**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 2 ఏప్రిల్, 2020.**

# మార్క్సిస్టు యోధుడు కుంజా బొజ్జి మృతికి సిపిఎం సంతాపం

సిపిఎం సీనియర్ నేత, భద్రాచలం మాజీ శాసన సభ్యులు, గిరిజన పోరాట యోధుడు, నిరాడంబర జీవి, నిష్కలంక ప్రజా నాయకుడు కామ్రేడ్ కుంజా బొజ్జి (95) మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సంతాపం తెలియచేస్తున్నది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తోంది.

భద్రాచలం నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతం అడవి వెంకన్న గూడెంలో 1926 లో జన్మించిన కుంజా బొజ్జి 1950 లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొరియర్‌గా పనిచేశారు. 1970లో సిపిఎం పార్టీలో సభ్యునిగా చేరిన కుంజా బొజ్జి ఆదివాసీ హక్కుల పోరాటంలో అగ్ర భాగాన నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో 1985లో సిపిఎం తరపున భద్రాచలం నియోజకవర్గానికి తొలిసారి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 1989,1994లో కూడా ఎమ్మెల్యేగా గెలుపొందారు.

వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, పోడు భూములు, తునికాకు పోరాటాలకు నాయకత్వం వహించారు. భూస్వామ్య గుండాల దాడులను, ఆనాటి నక్సలైట్లు దాడులను ఎదుర్కొని ఆదివాసీ హక్కుల కోసం నిలబడ్డ ధీశాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో కరెంట్, రోడ్లు, తాగు నీరు, సాగు నీరు ఇలా అనేక మౌలిక సదుపాయాల కల్పనలో కుంజా బొజ్జి శాసన సభ్యునిగా విశేష కృషి చేసారు. తాను నమ్మిన విప్లవ సిద్ధాంతం కోసం పట్టిన ఎర్రజెండాను కడదాకా మోసిన పోరాట యోధుడు కామ్రేడ్ కుంజా బొజ్జి.

ఆయన మృతికి సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలియచేస్తోంది. రేపు (13 ఏప్రిల్) ఉదయం ఆయన స్వగ్రామం అడవి వెంకటన్న గూడెంలో అంత్యక్రియలు జరుగుతాయి.

**(వేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి